## జిల్లా ఖజానా కార్యాలయంలో బదిలీలు

- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టీజీఓ శాఖ

3 లో




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 25, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## అమ్మ ఆదర్శ పాఠశాలల

# పనులు పూర్తి చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు ఆగస్టు నెలాఖరు లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 955 పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టగా, 508 పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తయినట్లు, 447 పాఠశాలల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రతి 10 రోజులకు ఎన్ని పాఠశాలల పనులు పూర్తవుతాయో లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా మిగతా 2లో..

## ఎంపీ వద్దిరాజు కేంద్ర న్యాయశాఖ మంత్రికి వినతిపత్రం సమర్పణ



3 లో



2 లో

## రాహుల్ గాంధీని కలిసిన కిసాన్ మోర్చా జాతీయ నేతలు

## ఖమ్మంలో పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల



- ప్రారంభించిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** చేనేత రంగానికి పట్టుకొమ్మ 'పట్టుపాక'గా పేరుగాంచిన పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలోని పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో శ్రీ సాయి చేనేత హస్త కళా ప్రదర్శన ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన లిపుట్టపాక మహిళ చేనేత వస్త్ర మిగతా 2లో..

## క్లాస్ టీచర్ అనుకునేరు.. ఖమ్మం జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇక్కడ ఫొటోలో బాగా పరిశీలించి చూడండి... తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చుని వారితో ఆప్యాయంగా మాట్లాడుతున్న సార్ ను చూడండి... చూడటానికి క్లాస్ టీచర్ లా కనిపిస్తున్నాడని కన్ ఫ్యూజ్ కావద్దు.... ఎందుకంటే అతను ఖమ్మం జిల్లా కలెక్టర్... ఇటీవల ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్ తనదైన ప్రత్యేక మార్క్ తో పరిపాలనలో దూసుకెళుతున్నారు... ఒక రోజు రైతులతో కలిసి పొలాల గట్లపై నడిచాడు... మరో రోజు ఖమ్మం లైబ్రరీలో విద్యార్థులతో కలిసి కూర్చుని వారి సమస్యలు తెలుసుకున్నారు... మొన్న



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు... మరుసటి రోజు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల సమస్యలు తెలుసుకున్నారు... నిన్న ఇలావీవీపాలెం గ్రామంలో పాఠశాలలకు వెళ్లి క్లాస్ రూం లో కూర్చుని విద్యార్థులతో ముచ్చటించారు. ఇలా జిల్లా పరిపాలన అధికారిగా ముజామిల్ ఖాన్ తన మార్క్ తో పాలనను ప్రజలకు చేరువ చేస్తున్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ పరిశీలించి, మధ్యాహ్న భోజన తయారువాళ్ళతో సమస్యలు, వారి స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల

# పనులు పూర్తి చెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి..)

కార్యాచరణ చేయాలన్నారు. ఇచ్చిన టైం లైన్ కు కట్టుబడి పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు అంతర్గతంగా సమీక్షలు చేసుకొని, రోజువారి పనుల పురోగతి జరిగేలా చూడాలన్నారు. పనులు తుది దశలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల పనుల నమోదు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో టిజి ఇడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన 177 పాఠశాలల అభివృద్ధి పనుల్లో 104 పనులు పూర్తి కాగా, 73 పాఠశాలల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇట్టి పనులు పీఆర్, ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ సిహెచ్. వేణు, పీఆర్ ఇఇ లు వెంకట్ రెడ్డి, శ్రీరాం కోటి నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ బి. రాజు, విద్యాశాఖ ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల

(మొదటిపేజీ తరువాయి..)

ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయశాలను తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24 వ డివిజన్ కార్పొరేటర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు. దక్షణ తెలంగాణ చేనేత రంగంలో మూలమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్టపాక గ్రామంలో ఎంతోమంది చేనేత కార్మికులు తమ కళాఖండాలతో ఎన్నో పద్మశ్రీ అవార్డులు, జాతీయ,అంతర్జాతీయ అవార్డులు సాధించారని అలాంటి పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులతో తయారుచేసిన వస్త్రాలతో ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు, మహిళలు చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రదర్శనశాలను సందర్శించాలని ఆయన కోరారు. రాష్ట్ర చేనేత సహకార హ్యాండ్లూమ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో చేనేత రంగానికి మంచి రోజులు రాబోతున్నాయని, రైతు భరోసా అనంతరం చేనేత రంగానికి చేయూత నిచ్చే పలు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన చెప్పారు. తుమ్మల నాయకత్వంలో చేనేత కార్మికులు ఉపాధి అవకాశాలు మెరుగుపడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనశాలలోపుట్టపాక సిల్క్ , కాటన్ చీరలు – సీకో షర్టింగ్, కాటన్ క్లాత్స్, థెలియా చీరలు %ఢ% దుపట్టాలు, చున్నీలు,కాటన్ బెడ్ షీట్లు,దివాన్ సెట్లు, డ్రెస్ మెటీరియల్స్, టాప్స్, టవల్స్ %ఢ% కెర్చీఫ్ మొదలగు వస్త్రాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( టి యు డబ్ల్యూ జే ఐజేయు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్, పుట్టపాక మహిళ చేనేత ఉత్పత్తుల సహకార సంఘం అధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గజం పుష్పలత, కోశాధికారి పానుగంటి పద్మ, టి రామకృష్ణ, సామల హర్షిత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన కిసాన్ మోర్చా జాతీయ నేతలు

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్ :** ఢిల్లీ పార్లమెంటు భవనంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు కలిసి రైతు సమస్యలపై గంట సేపు సమగ్రంగా చర్చించడం జరిగింది. పార్లమెంట్లో ప్రవేటు బిల్ పెట్టి రైతాంగ సమస్యలపై చర్చకు వచ్చే విధంగా పట్టు బడతామని రైతు నాయకులకు రాహుల్ హామీ ఇచ్చారు. రైతు నాయకులు కోరిన డిమాండ్లలో ప్రదానమైనవి స్వామినాథన్ సిఫార్సులు అమలు చేసి అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని అలాగే మద్దతు ధరలకు చట్ట భద్రత కల్పించాలని అన్ని పార్టీలతో సంప్రదించి ప్రభుత్వం పై పోరాడతామని తెలిపినారు. రాహులు గాంధీ ఈరోజు పార్లమెంటు ఆఫీస్ లో రైతు నాయకులతో చర్చించేందుకు అన్ని అనుమతులు తీసుకొని ఆహ్వానించినప్పటికీ రైతు నాయకులను రెండు గంటల పాటు పోలీసులు అడ్డుకున్నారు. చివరికి రాహుల్ స్వయం గా స్పీకర్ ను కలిసి రైతు నాయకులను లోనికి అనుమతించక పోతే పార్లమెంటు ముందు ధర్నా చేస్తానని హెచ్చరించగా రైతు నాయకులను అనుమతించ నైనది. రాహులు గరితోపాటుగా పార్లమెంటు సభ్యులు జయరాం రమేష్,



వేణుగోపాల్, రాజాజీ లు ఉన్నారు చర్చలు జరిపిన 12 మంది రైతు బృందం లో పంజాబ్ నుండి జగజిత్ సింగ్ దలైవాల, హర్యానా నుండి అభిమన్యు, ఉత్తరప్రదేశ్ నుండి లక్వేందర్ సింగ్, తెలంగాణ నుండి నల్లమల వెంకటేశ్వర రావు, కర్ణాటక నుండి శాంతకుమార్, తమిళనాడు నుండి పాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఖజానా కార్యాలయంలో బదిలీలు

- **ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టీజీఓ శాఖ**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు భాగంలో ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయంలో వివిధ విభాగాలలో బదిలీలో వెళ్ళిన వారు వచ్చినవారు వివరాలు: అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్స్ విభాగంలో డీటీఓ ఖమ్మం లో పనిచేస్తున్న శ్రీమతి కృష్ణ కుమారి డీఎస్టీ మరిపెడ కు, డీటీఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న బి.రాంబాబు డీటీఓ. ఖమ్మం కు బదిలీలో రావడం జరిగింది. సబ్ ట్రెజరీ ఆఫీసర్స్ విభాగంలో డీఎస్టీ కార్యాలయం వైరా నందు పనిచేస్తున్న మోదుగు వేలాద్రి -డీటీఓ ఖమ్మం కు, డీటీఓ ఖమ్మం లో పనిచేస్తున్న ఎల్లయ్య డీఎస్టీ వైరా కు బదిలీ అవడం జరిగింది. డీటీఓ లో పనిచేస్తున్న కేఏడీ. సాగర్ - డీటీఓ కొత్తగూడెం కు డీటీఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న బి.నాగేంద్ర కుమారి - డీటీఓ ఖమ్మం కు, డీటీఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు ఎస్టీఓ మధిర కు, ఎస్టీఓ మధిరలో పనిచేస్తున్న అశోక్ రెడ్డి డీటీఓ కొత్తగూడెంకు, ఎస్టీఓ నేలకొండపల్లి పనిచేస్తున్న ఎన్ వి కృష్ణారావు- ఎస్టీఓ ఇల్లందుకు, ఎస్టీఓ ఇల్లందు లో పనిచేస్తున్న కృష్ణయాదవ్ -డీటీఓ వరంగల్ కు, ఎస్టీఓ నెలకొండపల్లికి- డీటీఓ మహబూబాద్ లో పనిచేస్తున్న హఫీజ్ బదిలీలోరావడం జరిగింది. అలాగే సీనియర్ అకౌంటెంట్ విభాగంలో... సాయి ప్రవీణ్ - డీఎస్టీ మరిపెడ, దుర్గ ప్రసాద్ -డీఎస్టీ వైరాకు, రవీంద్రబాబు- డిఎస్టీ వైరా, వినయ్ కుమార్- డీఎస్టీ మరిపెడ, కేసంధ్యారాణి- డీటీఓ మహబూబాద్, కే శ్రీనివాసరెడ్డి- ఎస్టీఓ ఇల్లందు, సౌజన్య -ఎస్టీఓ మధిర, సంగిరెడ్డి-ఎస్టీఓ అశ్వరావుపేట, ముర్తుజా హుస్సేన్ -ఎస్టీఓ ఇల్లందు, వై. శ్రీనివాస్ రెడ్డి- ఎస్టీ ఓ నేలకొండపల్లి,

**జూనియర్ అకౌంటెంట్లు విభాగంలో...**

శోభారాణి- ఎస్టీఓ నేలకొండపల్లి, ఆఫీస్

**సభార్డినేట్స్ విభాగంలో...**

స్వామి-డీఎస్టీ వైరా, 2018 నుండి బదిలీల లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బదిలీల విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లుకి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఖమ్మం జిల్లా పక్షమున జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగ వేలాద్రి వారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఖజానా కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ బదిలీలో వచ్చిన వారినీ జాయిన్ చేసుకోవడం అలాగే బదిలీలోవెళ్లిన వారినీ రిలీవ్ చేయడం జరిగింది. జాయిన్ అయిన వారికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వెళ్లిన వారికి వారు చేసిన సేవలను గుర్తించి దుశాలవతోని సన్మానించడం జరిగింది..

## మధిర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మదిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఐటి రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాల్లో ఎన్నో విప్లవతమైన మార్పులు తీసుకవచ్చిన వ్యక్తి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే గొప్ప మనసున్న నాయకుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సొసైటీ బిక్కి కృష్ణ ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు, మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్ రావు, మధిర మండల పార్టీ సెక్రటరీ బొగ్గుల భాస్కర్ రెడ్డి, టౌన్ పార్టీ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ యాన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా వేణు, మాజీ శివాలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, నాయకులు బోయపాటి వెంకటేశ్వరరావు,జేవీ రెడ్డి,నారాయణ , కపిలవాయి జగన్మోహన్ రావు ,భోగ్యం ఇందిరా యువజన పార్టీ అధ్యక్షులు ముత్తవర ప్యారి ,అబ్బూరి రామన్ ,ఉమామహేశ్వర్ రెడ్డి ,ఆళ్ల నాగబాబు , నాగలవంచ రామారావు, ఖురేషి ,వేల్పుల శివ , పుచ్చకాయల వెంకటనారాయణ ,సైదా ,చీదిరాల రాంబాబు ,పరిసా శీను తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు కేంద్ర న్యాయశాఖ మంత్రికి వినతిపత్రం సమర్పణ



**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో ఖమ్మంకు చెందిన సీనియర్ న్యాయవాది తాళ్లూరి దిలీప్ చౌదరి ఆధ్వర్యాన న్యాయవాదులు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొత్త నేర చట్టాలను సమీక్షించి స్వల్ప సవరణలు తీసుకు రావాలని, పెండింగ్ లో ఉన్న సెంట్రల్ నోటరీల నియామకాలను వెంటనే చేపట్టాలని,అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లును అమలు జరపాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో ఖమ్మంకు చెందిన సీనియర్ న్యాయవాది తాళ్లూరి దిలీప్ చౌదరి ఆధ్వర్యాన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, సంక్రాంతి రాజశేఖర్ తదితరులు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కు వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్ ఆవరణలోని ఛాంబర్ లో బుధవారం మధ్యాహ్నం వారు మంత్రిని కలిశారు. సెంట్రల్ నోటరీస్ నోటిఫికేషన్ 2021లో వేయగా 2000మంది న్యాయవాదులు దరఖాస్తు చేశారని, వాటిని వెంటనే పరిశీలించి నియామకాలు జరపాలని మంత్రికి వివరించారు. అదేవిధంగా అడ్వకేట్ ప్రొడెక్షన్ బిల్లు అమలునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిని కోరారు. కొత్త నేర చట్టాలలో స్వల్ప సవరణల విషయమై జిల్లా జడ్జిలు,జిల్లా కోర్టుల ప్రాక్టీసింగ్ సీనియర్ న్యాయవాదుల సూచనలు స్వీకరిస్తే బాగుంటుందని, ఇందుకు గాను సదస్సులు, సమావేశాలు జరపాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర, న్యాయవాదులు దిలీప్ చౌదరి, శ్రీనివాస్,రాజశేఖర్ లు మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ తప్పకుండా పరిశీలిస్తానని హామీనిచ్చారు.

## కేంద్ర బడ్జెట్ తెలంగాణకు మొండిచేయి చూపింది



**భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణా రాష్ట్రానికి మొండిచేయి చూపిందని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణా ప్రజలను నిరాశపరిచిందని, బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగస్తులు అసంతృప్తి చెందారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2 గంటల ప్రసంగంలో తెలంగాణా ఊసే ఎత్తలేదని కొత్వాల అన్నారు. తెలంగాణాకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలకు నిధులు కేటాయించలేదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ డీఏ పక్షాలకు వారలు కురిపిస్తూ, ఎన్ డీఏ ఇతర ప్రతిపక్షాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని కొత్వాల అన్నారు. ఈ బడ్జెట్ ప్రధాని మోడీకి తెలంగాణాపై వున్నా ద్వేషానికి తార్కాణం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణాకు నిధులు కేటాయించనందుకు తెలంగాణాకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలనీ కొత్వాల డిమాండ్ చేసారు.

## సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సంతకాలు సేకరణ...



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఖమ్మం టూ టౌన్ పరిధిలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ CPM పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాపర్తి నగర్ సెంటర్ లో ప్రతి రహదారి తిరుగుతూ పార్టీ శ్రేణులు ప్రజల ఇండ్లకు వెళ్లి సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొంత కాలంగా వీధులు వెంట భయంకరంగా కుక్కల, కోతుల బెదడ బాగా పెరిగింది అని అధికారులు ఈ సమస్యపై తగు జాగ్రత్తలు తెలుసుకోని సమస్య పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారులపై వెళుతున్న చిన్న పిల్లలపై దాడులకు దిగుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు ఫలితంగా నగరంలో దాదాపు అన్ని ప్రధాన రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి అని, వెంటనే యుద్ధప్రాతిపదికన గుంతలు పూడ్చడానికి అధికారులు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరం అంతా పిచ్చి మొక్కలు పెరిగి అంటువ్యాధులు వచ్చే అవకాశాలు పెరిగాయి అని, కార్పొరేషన్ జవాను లతో సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, శెట్టి రవీందర్, హుస్సేన్, ఫకీరు సాహెబ్, నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి , వాసు, గుమ్మడి బిక్షం , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కట్టాగాంధీని పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఎం నాయకులు కట్ట గాంధీని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా గాంధీ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.గాంధీ కుమారుడు ప్రముఖ న్యాయవాది కట్ట పూర్ణచంద్రరావును వారి తండ్రి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పరమర్శించిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు మరియు వార్డ్ కౌన్సిలర్ అరిగే శ్రీనివాసరావు ఉన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగ్స్ ఆవిష్కరించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బుధవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తో కలిసి కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఈ జూట్ బ్యాగులను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల ను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం పాఠశాల సామాజిక బాధ్యతను తెలియజేస్తుం దన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య సామాజిక అంశాల పట్ల బాధ్యతగా వ్యవహరించడాన్ని ప్రతి పాఠశాల కరస్పాండెంట్ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగుల ను పంపిణీ చేస్తున్నామని , విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. సమాజాన్ని చైతన్య ం పరిచేలా పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగుల పంపిణీ , వనమహోత్సవం నిర్వహించి మొక్కలను పెంచడం, సీడ్ బాల్స్ విద్యార్థులతో తయారు చేయించి జిల్లాలోని పలు ఖాళీ ప్రాంతాలలో వేయడం , మట్టి వినాయకులను పూజించాలని ప్రచారం చేయడం తదితర ప్రకృతి పరిరక్షణ చైతన్య కార్యక్రమాలను దశలవారీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా తాండ్ర వినోద్ రావు బర్త్ డే వేడుకలు







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు ఖమ్మం పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు 53వ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ జిల్లా, మండల నాయకులు, మరియు తాండ్ర వినోద్ అన్న యువసేన కార్యకర్తలు, కారేపల్లి, తల్లాడ, ఎన్కూర్, కల్లూరు, పాల్వంచ, మండలాలలో మరియు కొత్తగూడెం నగరంలో వారి పుట్టిన రోజు సందర్భంగా కేక్ లు కట్ చేసి వృద్ధాశ్రమాలలో పండ్లు పంచి పెట్టారు, ఖమ్మం నగరంలో ప్రముఖ వృద్ధాశ్రమంలో వినోదన్న యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వృద్ధులకు పండ్లు పంచి పెట్టారు. యువసేన కార్యకర్తలు మాట్లాడుతూ గతంలో వినోద్ రావు రాజకీయాలలోకి రాక ముందు అనేక సేవ కార్యక్రమాలు చేసారు అని, రాజకీయాలలోకి వచ్చిన తరువాత కూడా సేవ కార్యక్రమాలను కొన సాగించడం చాలా సంతోషకరమని, ముందు వినోదన్న యువసేన ఆధ్వర్యంలో ఇంకా అనేక కార్యక్రమాలను చేపడతామని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో భార్గవ్, మోహన్, నవీన్, ప్రవీణ్, రామ్ చరణ్, జావీద్ అలి, మణికంఠ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజలను మరిచిన కేంద్రం

### సిపిఐ నేత బాగం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ప్రోత్సాహకాలు ఎక్కడ ఎర్కొనలేదనికార్పొరేట్లు, సంపన్న వర్గాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ను రూపొందించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగంహేమంతరావు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగ వ్యతిరేక బడ్జెట్గా ఉందని ఆయన అభివర్ణించారు. రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశంలో నూటికి 60 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగానికి మాత్రం కేవలం రూ.1.52 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల ఉన్న వివక్షను తెలియజేస్తుందన్నారు. ఇప్పటికీ స్థూల జాతీయ ఉత్పత్తిలో 15 శాతం వాటా కలిగిన వ్యవసాయ రంగం బిజెపి హయాంలో కూనరిల్లుతుందని యావత్ దేశ సంపదను కలిగికార్పొరేట్లకు కట్టబెడుతున్న బిజెపి వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ల పరం చేసే క్రమంలోనే బడ్జెట్లో వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. పారిశ్రామిక రంగానికి, కార్పొరేట్ ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ప్రకటించిన కేంద్రం వ్యవసాయం రంగానికి మాత్రం కనీస ప్రోత్సాహకాలను ప్రకటించలేదన్నారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరల విషయం కనీస ప్రస్తావనకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఆహార భద్రత



విషయంలోను కేటాయింపులను తగ్గించిందన్నారు. గ్రామీణ ప్రాంత ఉపాధి కూలీల విషయంలోను కేటాయింపులను భారీగా తగ్గించిందని హేమంతరావు తెలిపారు. సంపన్న వర్గాలు, కార్పొరేట్ శక్తులు మాత్రమే నిర్మలా సీతారామన్కు కనిపించాయని హేమంతరావు ఆరోపించారు. పేద, మధ్యతరగతి ప్రజలను బతకనివ్వని స్థితికి కేంద్ర ప్రభుత్వం నెట్టివేసిందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగ పరిరక్షణకు సంఘటిత పోరాటాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చెయ్యి

- **ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండి చెయ్యి చూపించింది. దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదు. గత ఓటాన్ బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు , ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్ ను పెంచారు. బడ్జెట్ మొత్తం లో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గింది. గత మొత్తం బడ్జెట్ 45,03,638 కోట్ల నుండి 48,21,000 కోట్లకు పెరిగింది. అంటే 7 శాతం బడ్జెట్ పెరిగింది. కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారు. గత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్లో విద్యారంగానికి 1,12,899(2.5%) కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేసిన కేంద్రంలో నాడు బడ్జెట్లో ప్రతిపాదించిన డిజిటల్ గ్రంథాలయం నిధులు, జాతీయ విద్యా మిషన్ నిధులు, ఏకలవ్య పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ, 157 నర్సింగ్ కళాశాలలు,ఐటీఐ లకు బడ్జెట్ వంటి అంశాలను ప్రస్తావనే లేదు గత నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండా పేపర్ పైనే బడ్జెట్ ను చూపిస్తుంది. ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యుజిసికి భారీగా నిధులు కోతపెట్టారు గత బడ్జెట్లో యుజిసికి 5360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నారు. 2023 లో యుజిసికి 6409 కోట్లు రూపాయలు మాత్రమే యుజిసికి కేటాయించారు. కేంద్ర యూనివర్సిటీలకు గతం కంటే స్వల్పంగా నిధులు పెంచారు గత బడ్జెట్లో 14,903.87 కోట్లు కేటాయింపులు చేస్తే ప్రస్తుతం 15,928 కోట్లు కేటాయించారు. సెంట్రల్ యూనివర్సిటీ నూతన భవనాలు ఫెలోషిప్ పెంపు హాస్టల్స్ నిర్మాణం గురించి అభివృద్ధికి నిధుల ప్రస్తావన లేదు. ఐఐటీలను గత బడ్జెట్లో 9661.50 కోట్లు ఈ బడ్జెట్లో 10,324.50 కోట్లు కేటాయింపులు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ గురించి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు కేటాయింపులు గురించి, ఈ బడ్జెట్ లో ప్రస్తావన తీసుకొని రాలేదు. ఎన్ఐటీలకు గత సంవత్సరం 4820.60 కేటాయిస్తే ఈ సంవత్సరం 5040 కోట్లు -ఐఐఎస్ ఆర్ గత సంవత్సరం 815.40కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 918.27 కోట్లు కేటాయించారు.- ఐఐఎస్ ఆర్ లకు గత సంవత్సరం 1462 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 1540 కోట్లు కేటాయించారు. అంటే పరిశోధనలకు ప్రధాన కేంద్రాలైన ఈ విద్యా సంస్థలలో నిధులను అభివృద్ధికి మౌలిక సదుపాయాల కోసం కాకుండా వాటి నిర్వహణ కోసం మాత్రమే కేటాయిస్తుంది. దేశంలో పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబుతున్నాయి. ఆసర్ రిపోర్ట్, ఆసోచామ్ రిపోర్టులు దేశంలో ఒక లక్ష టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,సరైన మౌలిక సదుపాయాలు లేవని, టాయిలెట్స్ ,భవనాలు కనీసం కరెంట్ సౌకర్యం లేకుండా ఉన్నాయని నివేదికలు చెబుతుంటే, బడ్జెట్లో మాత్రం పాఠశాల విద్యకు గత బడ్జెట్లో 68,804.85 కేటాయిస్తే ఈ సంవత్సరం 71,50893 కోట్లు కేటాయించారు.

ఉన్నత విద్యకు గత బడ్జెట్లో 44,094.62 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 53,196.28.కోట్లు కేటాయించారు. బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో "సమూల మార్పులు తెచ్చే,భవిష్యత్ మార్చే విద్యావిధానం అని తీసుకుని వస్తున్న నూతన విద్యావిధానం - 2020" ఈ బడ్జెట్ తో అమలు చేస్తారా ? అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రశ్నిస్తుంది. నూతన విద్యావిధానం -2020, దాని ప్రతిపాదనలు ఈ దేశంలో అమలు చేయాలంటే కనీసం 6% నిధులు (4,82,100) కోట్ల నిధులు అవసరం అని చెబితే ప్రభుత్వం ప్రస్తుతం ఒక లక్ష కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. దేశం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే జిడిపి లో 6 శాతం కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు , మేధావులు, చెబుతున్న మోదీ ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుంది. ఈ బడ్జెట్ నిధులతో భారత దేశం, ఇతర దేశాలతో ఎలా పోటీపడుతుంది. ప్రతి యేటా భారత దేశం నుండి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు వలసలు పోతున్న కనీసం ఆలోచన లేని మోదీ ప్రభుత్వం దేశ విద్యారంగాన్ని కార్పోరేట్ కోసం మాత్రమే పెడుతుందని ఎస్. ఎఫ్. ఐ ఆరోపిస్తుంది. రానున్న కాలంలో 1000 ఐటి ఐలను అభివృద్ధి చేస్తామని, విద్యారుణాలను పెంచుతూ 10 లక్షల వరకు ఇస్తామని,20 లక్షల మంది నైపుణ్య శిక్షణ అందిస్తామని చెబుతూనే కార్పోరేట్ శక్తుల ఉత్పత్తికి గుమాస్తాల తయారీకి చర్యలు తీసుకుంటు ఒదనే చెప్పిందని విమర్శించారు. బడ్జెట్ ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని ఎస్. ఎఫ్. ఐ కోరుతుంది.

# దోపిడీ విముక్తికై కార్మికులు ఐక్యం కావాలి...

- **వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** దోపిడీ విముక్తికై కార్మికులు ఐక్యం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ అన్నారు. మండలంలోని కాచిరాజు గూడెం గ్రామంలో వ్యకాస పాలేరు నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులను సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యకాస జెండాను సంఘం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు.సంఘం జిల్లా నాయకులు పొన్నెకంటి సంగయ్య ప్రిన్సిపాల్గా వ్యవహరించిన, ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు క్లాసులు బోధించారు. శ్రమ దోపిడీ విముక్తికై కార్మికులంతా ఐక్యంగా పోరాడి,కార్మిక రాజ్య




స్థాపనకు కృషి చేయాలని కోరారు. నేటి సమాజంలో అతి తక్కువ వేతనంకు పనిచేస్తున్నది వ్యవసాయ కూలీలే అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను వివరించారు. రాబోయే రోజుల్లో కార్మిక శక్తి జరిపే పోరాటాలకు సంసిద్ధం కావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటూ పేదలను నిరుపేదలుగా చేసేందుకు ఎలాంటి చట్టాలను తయారుచేస్తుందో వివరించారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి ఈ దేశ భవిష్యత్తును నిర్మించేందుకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు వ్యవసాయ కూలీలు అగ్రభాగాన ఉండాలని కోరారు.కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్న యజమానులకు కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వానికి తగు రీతిలో బుద్ధి చెప్పలేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కార్మికులంతా ఐక్యంగా ఉండి కార్మిక శక్తి ఏంటో పాలకులకు తెలపాలన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఆందోళనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీనివాస్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఉరడీ సుదర్శన్ రెడ్డి,పొన్నం వెంకటరమణ, తోట పెద్ద వెంకట రెడ్డి, గద్దల రత్తమ్మ, కారుమంచి గురవయ్య, అద్దంకి తిరుమలయ్య, గుంటి వెంకన్న, జింకల బాలరాజు, వీరబాబు, శ్రీను, నాగేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** పార్లమెంట్లో ప్రవేశపెట్టబడిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక వ్యవసాయ సాగు విస్తీర్ణంలో మొదటిది మన దేశమని అన్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో 15 శాతం వ్యవసాయ రంగానిదే అయినప్పటికీ ఆ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం గతంలో లాగ పట్టించుకోలేదని 48 లక్షల కోట్ల బడ్జెట్లో 1.52 లక్షల కోట్లు కేటాయించి చేతులు దులిపేసుకుందని విమర్శించారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధరల ప్రస్తావన లేదని అన్నారు. స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తూ అన్ని పంటలకు కనీస మద్దతు ధరలను నిర్వహించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 70శాతం గా వున్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్లు కేటాయించారని, ఈ సంవత్సరం కూడా 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుందని అన్నారు. గత బడ్జెట్లో ఆహార భద్రతకు 2.12 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 2 వేల కోట్లు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్లు ఉందని ఆరోపించారు. బడ్జెట్కు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాలి అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఆర్.ప్రకాష్, సారంగి పాపారావు, గద్దల జనార్ధన్, వెంకటమ్మ, పడిగల నాగేశ్వరరావు, వర్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ రావు కుటుంబానికి చేయూత



**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి:** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇల్లందులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఎస్ మోహన్ రావు ప్రమాదవశాత్తు కాలు విరిగినందున బుధవారం ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్ వైజర్ శ్రీనివాసరావు, మరియు సిబ్బంది అందరూ పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ రావు కుటుంబానికి ఆర్థికసాయం అందించారు.